సంపుటి :02 సంచిక :59 పేజీలు :04

# అక్షర దర్బార్

www.aksharadarbar.com voice of the people

వెల ₹5




గురువారం 17, ఏప్రిల్ 2025

## రేపు ములుగు జిల్లాలో మంత్రుల పర్యటన





- వెంకటాపురం మండలంలో రెవెన్యూ సదస్సు
- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న పొంగులేటి, సీతక్క
- భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్టుపై అధికారులకు దిశానిర్దేశం

## ట్రాక్టర్‌కు నెలకు రూ.10 వేలు!

### ఇసుక అక్రమ వ్యాపారుల నుంచి వసూళ్లు

- హన్మకొండ జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్‌కు కాసుల పంట
- కానిస్టేబుల్‌ను ముందుపెట్టి ఆతడి ద్వారా ఆఫీసర్ దందా
- కరీంనగర్ జిల్లాలోని మరో రెండు పోలీస్‌స్టేషన్లలోనూ ఇదే పరిస్థితి
- కలకలంరేపిన అక్షరదర్బార్ కథనం
- పోలీస్ నిఘా వర్గాల ఆరా..



ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన పోలీసులే వ్యాపారులకు దన్నుగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. భూపాలపల్లి నియోజకవర్గంలోని పోతుగల్, వేములపల్లి, మొగుళ్లపల్లి శివారు వాగు నుంచి ఇసుక అక్రమ తరలింపు సందట్లో సడేమియాలా మొగుళ్లపల్లి మండలానికి పొరుగున గల హన్మకొండ జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్ ఆఫీసర్‌కు కాసుల పంట పండుతోంది. సదరు అధికారి తనకు దగ్గరగా ఉండే ఓ కానిస్టేబుల్‌ను ముందుపెట్టి అతడి ద్వారా ఒక్కో ఇసుక ట్రాక్టర్ నుంచి నెలకు రూ. 10 వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇసుక ట్రాక్టర్ల నుంచే నెలనెలా లక్షల్లో అదనపు ఆమ్‌దాన్ పొందుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా హన్మకొండ జిల్లాలోని మరో పోలీస్‌స్టేషన్‌తోపాటు కరీంనగర్ జిల్లాలోని మరో రెండు పోలీస్‌స్టేషన్లలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తంగా భూపాలపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఆర్థికభారం తగ్గించాలనే ఓ ముఖ్య ప్రజాప్రతినిధి సదుద్దేశం ఇటు ఇసుక అక్రమ వ్యాపారులకు అటు పోలీసులకు బాగా కలిసి వచ్చిందనే టాక్ వినిపిస్తోంది.

– అక్షరదర్బార్, హనుమకొండ

02

## ఈడీ ఆఫీస్ ఎదుట కాంగ్రెస్ ధర్నా..

### హాజరైన మీనాక్షి నటరాజన్, భట్టి, మహేష్‌కుమార్ గౌడ్



## ఐదేండ్లుగా లూప్‌లైన్‌లోనే..



- లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ అందని ద్రాక్షే !
- రిటైర్మెంట్‌కు చేరువలో అనేక మంది ఆఫీసర్లు
- ప్రమోషన్లలో 1995 బ్యాచ్ అధికారులకు తీవ్ర అన్యాయం
- అధికార పార్టీ సిఫారసు లేఖలకే ప్రాధాన్యమంటూ అసంతృప్తి
- త్వరలోనే రాష్ట్రంలో డీఎస్పీల బదిలీలు !
- ఈనెల 25న జీవో రిలీజ్ !
- ఈసారైనా అవకాశం దక్కుతుందన్న ఆశలో పలువురు..

05

తెలంగాణలో మరోమారు డీఎస్పీల బదిలీలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. ఈనెల 25న జీవో కూడా రిలీజ్ కానున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ఫిబ్రవరిలో భారీఎత్తున డీఎస్పీలను బదిలీ చేసింది. సీనియార్టీ ప్రకారం కొంతమంది డీఎస్పీలకు అడిషనల్ ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేసింది. అయితే 1995 బ్యాచ్ డీఎస్పీలు కొందరు ప్రమోషన్ పొందినప్పటికీ గత ఐదు సంవత్సరాలుగా లూప్ లైన్‌లోనే మగ్గుతూ అసంతృప్తిగా విధులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం లాగానే, కాంగ్రెస్ సర్కారు సైతం అధికార పార్టీ నేతల లేఖల సిఫారసుకు అధిక ప్రాధాన్యమిస్తోందని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఒకే అధికారికి మూడు లా అండ్ ఆర్డర్ పోస్టులు పొందడం మిగతా అధికారులకు మింగుడు పడటంలేదు. రిటైర్మెంట్‌కు దగ్గరపడుతున్నప్పటికీ ప్రమోషన్ దక్కడం లేదని వాపోతున్నారు. ఈక్రమంలోనే ఈసారి బదిలీల్లోనైనా ఐదేళ్లుగా లూప్ లైన్‌లో డ్యూటీలు చేస్తున్న తమకు లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ లభిస్తుందా అన్న ఆశతో డీఎస్పీలు ఎదురుచూస్తున్నారు.

– అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్



## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

- పోలీసుల అదుపులోకి నలుగురు నిందితులు
- హెచ్ఐవీ పరీక్ష కిట్లు, కండోమ్ ప్యాకెట్స్, సెల్ ఫోన్లు, టూ వీలర్, నగదు స్వాధీనం

03

# వడదెబ్బ... జర జాగ్రత్త

- ద్రవశాతం ఎక్కువ ఉండే పదార్థాలు తీసుకోవాలి
- ముల్కనూర్ వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి

అక్షర దర్బార్, భీమదేవరపల్లి: రోజురోజుకూ పెరుగుతున్న ఎండలకు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్ రెడ్డి కోరారు. ఎండ వేడిమి పెరుగుతుండడంతో జ్వరం, తలనొప్పి వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న వారు ఆసుపత్రికి వస్తున్నారని, ప్రజలు బయటికి వెళ్లే సమయంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఇలా సూచించారు. గ్రామాల్లో రైతులు, ఉపాధి హామీ కూలీలు ఉదయం 11 గంటల లోపు పనులు ముగించుకోవాలి. తప్పనిసరి పరిస్థితుల్లో ఎండలో బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ, తెల్ల రుమాలు ధరించాలి. గర్భిణులు, బాలింతలు, 10సంవత్సరాల పిల్లలు, 60 సంవత్సరాలు పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. తరుచూ శుభ్రమైన నీటిని తాగాలి. ఫ్రూట్ జ్యూస్, ద్రవశాతం ఎక్కువ ఉండే పుచ్చకాయ, బత్తాయి, సంత్రాలు, ద్రాక్ష ఎక్కువ పొటాషియం కలిగిన అరటి పండ్లు తీసుకోవాలి. వీలైనంతవరకు టీ, కాఫీ, మద్యం, తీపి పదార్థాలు అధిక ప్రోటీన్ గల ఆహారం, ధూమపానం, కూల్‌డ్రింక్స్, సోడా, ఎక్కువ కారం, మసాలాలతో ఉన్న ఆహారం తీసుకో వద్దు అని తెలిపారు.







పగలు డంపింగ్ రాత్రి షిఫ్టింగ్

- ఇసుకాసురుల ఇష్టారాజ్యం
- భూపాలపల్లి నియోజకవర్గంలో యథేచ్ఛగా తవ్వకాలు
- మొగుళ్లపల్లి, పోతుగల్, వేములపల్లి వాగును చెరబట్టిన కేటుగాళ్లు

ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ కొందరు వ్యాపారులు చెలరేగిపోతున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని పోతుగల్, వేములపల్లి, మొగుళ్లపల్లి శివారు వాగు నుంచి నిత్యం ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులకు ఆర్థికభారం తగ్గించాలనే సదుద్దేశంతో స్థానిక అవసరాల కోసం వాగులో నుంచి ఇసుకను తీసుకెళ్ల నివ్వండి అంటూ ఓ ముఖ్య ప్రజాప్రతినిధి అధికారులను ఆదేశించగా.. ఇదే అదునుగా భావించిన కొందరు కేటుగాళ్లు అక్రమాలకు తెరలేపారు. పక్కనున్న హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి కొందరు లీజ్‌కు తెచ్చుకోగా, మరికొందరు ట్రాక్టర్లు కొనుగోలు చేసి మరీ ఈ దందా కొనసాగిస్తున్నారు. రోజుకు సుమారు 50 ట్రాక్టర్లతో ఇండ్లు, బంధువులు, మిత్రుల భూముల వద్ద పగలు డంప్ చేస్తున్నారు. రాత్రి వేళ లో నియోజకవర్గం, జిల్లా దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కాగా, కొద్ది రోజుల కింద పలు ఇసుక డంప్‌లపై రెవెన్యూ అధికారులు, పోలీసులు దాడులు చేసి గ్రామ పంచాయతీ కార్యదర్శికి అప్పగించారు. అయితే.. డంప్‌లు మాయమవడమేగాక, కేసులు కూడా లేకపోవడం గమనార్హం. ఇక అప్పటి నుంచి దాడులు కూడా నిలిచిపోవడంతో ఇసుక మాఫియా మరింత చెలరేగిపోతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

\- అక్షరదర్బార్, హనుమకొండ

2లో..

- ఓ ముఖ్య ప్రజాప్రతినిధి సూచనలు దుర్వినియోగం
- ట్రాక్టర్లు లీజ్ తీసుకోవడంతోపాటు కొనుగోలు చేసి దందా..
- గతంలో అక్రమంగా నిల్వచేసిన డంప్‌లను పట్టుకున్న అధికారులు
- కొద్ది రోజులకు మాయమైన ఇసుక.. కేసులు కూడా లేవ్..

# ట్రాక్టర్‌కు నెలకు రూ.10వేలు!

## ఇసుక అక్రమ వ్యాపారుల నుంచి వసూళ్లు

- హన్మకొండ జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్‌కు కాసుల పంట
- కానిస్టేబుల్‌ను ముందుపెట్టి ఆతడి ద్వారా ఆఫీసర్ దందా
- కరీంనగర్ జిల్లాలోని మరో రెండు పోలీస్‌స్టేషన్లలోనూ ఇదే పరిస్థితి
- కలకలంరేపిన అక్షరదర్బార్ కథనం
- పోలీస్ నిఘా వర్గాల ఆరా..

అక్షరదర్బార్, హన్మకొండ: ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన పోలీసులే వ్యాపారులకు దన్నుగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. భూపాలపల్లి నియోజకవర్గంలోని పోతుగల్, వేములపల్లి, మొగుళ్లపల్లి శివారు వాగు నుంచి ఇసుక అక్రమ తరలింపు సందట్లో సడేమియాలా మొగుళ్లపల్లి మండలానికి పొరుగున గల హన్మకొండ జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్ ఆఫీసర్‌కు కాసుల పంట పండుతోంది. సదరు అధికారి తనకు దగ్గరగా ఉండే ఓ కానిస్టేబుల్‌ను ముందుపెట్టి అతడి ద్వారా ఒక్కో ఇసుక ట్రాక్టర్ నుంచి నెలకు రూ. 10 వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇసుక ట్రాక్టర్ల నుంచే నెలనెలా లక్షల్లో అదనపు ఆమ్దాన్ పొందుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా హన్మకొండ జిల్లాలోని మరో పోలీస్‌స్టేషన్‌తోపాటు కరీంనగర్ జిల్లాలోని మరో రెండు పోలీస్‌స్టేషన్లలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తంగా భూపాలపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థికభారం తగ్గించాలనే ఓ ముఖ్య ప్రజాప్రతినిధి సదుద్దేశం ఇటు ఇసుక అక్రమ వ్యాపారులకు అటు పోలీసులకు బాగా కలిసి వచ్చిందనే టాక్ వినిపిస్తోంది.

**కేసులకు భయపడి..**

భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలానికి పొరుగున గల హన్మకొండ జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్ ఆఫీసర్‌కు ఇసుక అక్రమ వ్యాపారం కలిసి వచ్చిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్టేషన్ ఆఫీసర్ తనకు దగ్గరగా ఉండే ఓ కానిస్టేబుల్‌ను ముందుపెట్టి అతడి ద్వారా ఒక్కో ఇసుక ట్రాక్టర్ నుంచి నెలకు రూ. 10 వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే అడిగినంత ఇవ్వకపోతే కేసు నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల చిట్యాలకు చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదుచేయగా, రవాణాశాఖ కార్యాలయం చుట్టూ తిరిగి జరిమానా చెల్లించినందుకు మొత్తం రూ. 30 వేలు ఖర్చు అయినట్లు సమాచారం. దీంతో కేసులకు భయపడి కానిస్టేబుల్‌కు లంచం ముట్టజెప్పుతున్నట్లు తెలుస్తోంది. మరోపక్క ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ రాత్రివేళ పట్టుబడితే పెట్రోలింగ్ పోలీసులకు అదనంగా రూ. 5 వందల నుంచి రూ. వెయ్యి ఇచ్చి వెళ్లిపోవాలని వ్యాపారులకు సదరు కానిస్టేబుల్ చెప్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే రీతిన హన్మకొండ జిల్లాలోని మరో పోలీస్‌స్టేషన్‌తోపాటు కరీంనగర్ జిల్లాలోని మరో రెండు పోలీస్ స్టేషన్లలోనూ సేమ్ సీన్ కొనసాగుతున్నట్లు సమాచారం. కాకపోతే ఆయా పోలీస్‌స్టేషన్లలో నెలనెలా వసూళ్లు కాకుండా ట్రాక్టర్లు పట్టుబడితే వ్యాపారులతో అవగాహన కుదుర్చుకుని వదిలేస్తున్నట్లు సమాచారం.

**అక్షరదర్బార్ కథనం కలకలం**

భూపాలపల్లి నియోజకవర్గంలోని పోతుగల్, వేములపల్లి, మొగుళ్లపల్లి శివారు వాగు నుంచి నిత్యం ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న దందాపై నిన్న అక్షరదర్బార్‌లో ప్రచురితమైన కథనం కలకలం రేపింది. భూపాలపల్లి, హన్మకొండ, కరీంనగర్ జిల్లాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అక్షరదర్బార్ కథనంపై పోలీస్ నిఘా వర్గాలు ఆరా తీశాయి. మూడు జిల్లాల పరిధిలో ఎక్కడికక్కడ ఎస్బీ, ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారం సేకరించినట్లు తెలిసింది.

# కామ్రేడ్ రాంచంద్రునాయక్

- సీపీఐకి ఆత్మ చైర్మన్ పదవి
- పొత్తు ధర్మాన్ని మరవని డోర్నకల్ ఎమ్మెల్యే
- ఎన్నికల్లో వెంట నడిచిన ఎర్రజెండాకు స్నేహహస్తం
- పదవుల పంపకాల్లో ఆదర్శంగా ప్రభుత్వ విప్
- మొన్న మానుకోట చైర్మన్ పదవిలోనూ తనదైన మార్క్
- సంచలన నిర్ణయాలతో ప్రశంసలు..



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ముందొచ్చిన చెవుల కంటే.. వెనుకొచ్చిన కొమ్ము లే వాడి..!! అనే సామెత ఎక్కడైనా చెల్లుతుందేమో కానీ డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో, ముఖ్యంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ విషయంలో మాత్రం చెల్లదు. పదవులు పందేరంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు సంచలనంగా మారుతున్నాయి. వలస నాయకులు, జంప్ జిలానీల అంచనాలు తలకిందులు చేస్తూ వెనుకొచ్చిన వారు కొంతకాలం వేచి చూడాల్సిందే అంటూ సంకేతాలు పంపుతున్నారు. కష్టకాలంలో కాంగ్రెస్‌కు పదేళ్లు అండగా నిలిచినవాళ్లు, పార్టీ గెలుపు కోసం అహర్నిషలు శ్రమించిన వాళ్లను అందలమెక్కిస్తూ మిగిలిన ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. నామినేటెడ్ పదవుల కోసం తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ సాహసోపేతమైన నిర్ణయాలతో తన మార్క్ చాటుకుంటున్నారు. కొద్ది నెలల కింద మానుకోట మార్కెట్ కమిటీ పీఠంపై యువకుడు, ఉన్నత విద్యావంతుడు, అత్యంత గిరిజన పేద కుటుంబానికి చెందిన సుధాకర్‌నాయక్‌ను కూర్చోబెట్టారు. తాజాగా.. ఆత్మ చైర్మన్ పదవిని సీపీఐకి కేటాయించి ప్రత్యేకతను చాటుకున్నారు. డజన్ల కొద్ది నేతలు పోటీపడినప్పటికీ ఆయన మాత్రం తన ఆదర్శ ఆలోచన విధానాన్ని, స్నేహానికి తానిచ్చే ప్రాధాన్యతను మరోమారు చెప్పకనే చెప్పారు.

**ఆత్మ చైర్మన్‌గా సుధాకర్‌రెడ్డి ..**

అసెంబ్లీ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ పొత్తులో భాగంగా డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ గెలుపు కోసం కీలకంగా పనిచేసింది. ఇందుకు కృతజ్ఞతగా ఉత్సాహం నింపేవిధంగా, రాజకీయ స్నేహధర్మాన్ని మరింత బలోపేతం చేసే పద్ధతిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, డోర్నకల్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ నల్లు సుధాకర్‌రెడ్డి కి ఆత్మ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఈ మేరకు కురవి మండల కేంద్రంలోని రైతు వేదికలో సీపీఐ నాయకులు నల్లు సుధాకర్‌రెడ్డిని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ స్వయంగా శాలువాతో సత్కరించి, ఆత్మ చైర్మన్ గా ప్రకటించి, అభినందించారు. కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన నల్లు సుధాకర్‌రెడ్డి విద్యార్థి దశ నుంచి వామపక్ష రాజకీయాల్లోనే ఉన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సీపీఐ, పార్టీ అనుబంధ ప్రజా సంఘాల్లోకీలకంగా పనిచేశారు. అనేక ప్రజా పోరాటాల్లో ముందుడి నడిచారు. సుధాకర్‌రెడ్డిని ఆత్మ చైర్మన్‌గా నియమించడంపై ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్‌కు ప్రశంసలు లభిస్తున్నాయి.. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా, ప్రధానంగా డోర్నకల్ నియోజకవర్గవ్యాప్తంగా పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# చిట్యాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

**గర్భిణీలకు సేవలు, డెలివరీలపై అవగాహన**



అక్షర దర్బార్ చిట్యాల : ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ , పీహెచ్సీ ఒడితల చిట్యాల సబ్ సెంటర్ పరిధిలో డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలోని నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణిలకు సేవలందించేందుకు, పిల్లలకు టీకాలు, సేవలు, కుటుంబ నియంత్రణ పై అవగాహన, కిషోర బాలికల ఎదుగుదలపై 30 సంవత్సరాల పైబడిన వారికి బీపీ షుగర్ క్యాన్సర్, టీబీ, హెచ్ఐవి, వృద్ధులు అనారోగ్యానికి గురి కాకుండా వారికి సేవలు అందించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డాక్టర్ మౌనిక తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్రీదేవి సందీప్, ఆశా రాకేష్, బాలకృష్ణ, జిల్లా నాణ్యత నిర్వహణ బృందం సభ్యులు చిరంజీవి, మధుబాబు, శరత్, హెచ్ఈఓ సంజీవరెడ్డి, సూపర్వైజర్ విజిత గ్లోరీ, హెల్త్ అసిస్టెంట్ సుధీర్, ఏఎన్ఎంలు సుమలత, జయలత, ఫార్మా సిస్ట్ నర్సర్ల, స్టాఫ్ నర్స్ వనిత, ల్యాబ్ టెక్నీషియన్ రాజయ్య, డీఈవో వెంకటేష్ గౌడ్, జమాలుద్దీన్, ఆశాలు సునీత, లక్ష్మి విజయ విశాల, మానస కృష్ణవేణి సరోజన కమల, సునీత తదితరులు ఉన్నారు.

# వీధి కుక్కల దాడి

**- తొమ్మిది మందికి గాయాలు**

**- బెంబెలెత్తి పోతున్న ఉప్పరపల్లి గ్రామస్తులు**

**- పట్టించుకోని అధికారులు**



అక్షర దర్బార్, కేసముద్రం : వీధి కుక్కలు స్వైర విహారం చేయడంతో తొమ్మి ది మంది గాయాల పాలయ్యారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో రెండు రోజుల్లో తొమ్మి ది మందిపై వీధికి కుక్కలు దాడి చేశాయి. గురువారం తెల్లవారు జామున దారివెంట నడుస్తున్న వారితో పాటు ఇంటి ఆవరణలో ఉన్నవారిని సైతం కుక్కలు కరవడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని వెంటనే మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరిలించి చికిత్స అంది స్తున్నారు. ఘటనపై పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. గ్రామానికి చెందిన మంద రవి, సారయ్య, మహబూబి, అల్లావుద్దిన్, బిజిగ సాయిలు, కంచ కోమల, పాపయ్య ఎల్లయ్య వీధి కుక్కల దాడిలో గాయపడ్డారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామంలో దుర్గాభవాని గ్రామైక్య సంఘం, ముస్తాలపల్లి గ్రామంలో మారుతి గ్రామైక్య సంఘం, రామ కృష్ణాపూర్ లో మహేశ్వర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో గురువారం పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఏపీఎం రమాదేవి, నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ సమన్వయ సమితి సభ్యులు పర్ణం మల్లారెడ్డి, మల్లకపేట ఆలయ చైర్మన్ మహేందర్, మహిళా సంఘ నాయకులు కావ్య, లక్ష్మి, రాధ, ప్రియాంక, రాణి, సుగుణ చందన,ఎరుకల భారతి, పొన్నాల సునీత, యారా రజిత, పెళ్ళి పద్మ ఎరుకల సుకపాల. సిసి రాజు కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యభిచారం గృహంపై దాడి

- **పోలీస్,టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీ**
- **పోలీసుల అదుపులో నలుగురు నిందితులు**
- **హెచ్ఐవి పరీక్ష కిట్లు, కండోమ్ ప్యాకెట్స్,సెల్ ఫోన్లు,టూ వీలర్, నగదు స్వాధీనం**



అక్షర దర్బార్ నర్సంపేట : వ్యభిచార గృహంపై నర్సంపేట పోలీసులు,టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడి చేశారు. నిర్వాహకురాలు, ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లు, ఒక విద్యార్థితో పాటు మరో ఇద్దరు విటులను అదుపు లోకి తీసుకున్నారు. నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో పేదల గుడిసెలకు ఎదురుగా కిన్నెరపు ఉమా అనే మహిళ తన ఇంట్లో సెక్స్ వర్కర్లతో వ్యభిచారం నిర్వహిస్తున్నది. ఇతర ప్రాంతాల నుండి మహిళలను వ్యభిచార రొంపిలో దింపి తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నది. ఆమెతో పాటు బానోజీపేట గ్రామానికి చెందిన కొయ్యల రమేష్, కొయ్యల నితిన్, నర్సంపేట పట్టణానికి చెందిన కేసనపల్లి విక్రమ్ అనే యువకుడు, ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లతో కలిసి వ్యభిచార నిర్వహి స్తున్నది. పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికా రులు, నర్సంపేట ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యభిచార గృహంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. 29 హెచ్ఐవీ పరీక్ష కిట్లు, కండోమ్ ప్యాకెట్స్, 5 సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం, రూ. 2750 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యుల వద్దకు పంపి నలుగురు నిందితులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ రమణమూర్తి తెలిపారు. టాస్క్ ఫోర్స్ దాడిలో సీఐ కె. శ్రీధర్, డబ్ల్యూఏ ఎస్.ఐ రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ,కానిస్టేబుల్ బి.రాజు,బి. నరేష్, ఎం.గణేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వడదెబ్బ పరిహారం పెంపు అమలు ఎప్పుడు?

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: వేసవికాలంలో వడదెబ్బతో మృతి చెందిన బాధితులకు అందించే పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ.4లక్షలకు పెంచింది. ఎండలు, వడ గాలులు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఎండల తీవ్రతకు వడదెబ్బకు గురై అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం దీన్ని రాష్ట్ర విపత్తుగా పరిగణిస్తూ బాధిత కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్రేషియా చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇంత కుముందు వడదెబ్బతో మృతి చెందితే వారి కుటుంబాలకు రూ.50 వేల పరిహారం లభించింది. రాష్ట్ర విపత్తు సహాయ నిధి కింద ఈ మొత్తాన్ని ప్రభుత్వం అందజే స్తుంది. కాగా వడదెబ్బపై అధికారులు పల్లెల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలను అప్రమత్తంగా ఉంచేలా అధికారులు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని ఇప్పటికే వైద్యులు సూచిస్తున్నారు.

**- నిబంధనలు ప్రకారం**

ఎవరైనా వడదెబ్బతో మృతి చెందితే ముందుగా తహసీ ల్దార్ లేదా మండల వైద్యాధి కారికి సమాచారం ఇవ్వాలి. ఆ ప్రాంత ఉష్ణోగ్రతను పరిగణనలోకి తీసుకుంటారు. మర ణానికి ముందు ఆ వ్యక్తి శరీర ఉష్ణోగ్రతను నిర్ధారణ చేస్తారు. మృతదేహాన్ని వైద్యాధికారి, తహసీల్దార్, పోలీసు అధికారి సమక్షంలో పంచనామా చేపడతారు. ఆధార్, మరణ ధ్రువీకరణపత్రాలను సమ ర్పించి కుటుంబ సభ్యుల్లో సూచించిన వారికి నామినీ పేరిట ఎక్స్ గ్రేషియా అందజేస్తారు. మరణించిన వ్యక్తి పేరిట రైతు బీమా ఉంటే రెండింట్లో ఒక పరిహారం పొందే అవ కాశం ఉంటుంది. జాగ్రత్తలను ప్రజలు పాటించాలని చెబుతున్నారు. ముఖ్యంగా ఉపాధి కూలీ పనులకు వెళ్లేవారు మంచినీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. నీడకు పనులు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధి కారులు సామాన్య పేద ప్రజలకు తెలుపుతున్నారు.

# రైతులను ఆదుకుంటాం..

- **దెబ్బ తిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్**



అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలో ఆకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి తోటలను భూపాల పల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్య నారాయణ రావు పరిశీలించి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అకాల వర్షం( వడగళ్ల వాన) వలన దెబ్బ తిన్న కోల మల్లయ్య , గాజె చిరంజీవి లకు చెందిన అరటి తోటలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరిశీలిం చారు. అనంతరం ఎమ్మె ల్యే గండ్ర సత్య నారాయణ రావు రైతులతో మాట్లాడుతూ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మ ల నాగేశ్వరరావు లకు నష్టపోయిన రైతులను ఆదుకోవా లని వినతి పత్రాలను ఇచ్చానన్నారు. రైతులు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కోరారు. ఇట్టి విషయ మును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు సహాయం అందేలా చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు రుణ మాఫీ చేసిందని, నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిందని చెప్పారు.అనంతరం శ్యాయంపేట మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్ వి కె కె ఫంక్షన్ హల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేసు నమోదుకు నిరసనగా బైక్ ర్యాలీ ఎమ్మె ల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేసినట్టు ఎమ్మె ల్యే జీఎస్సార్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్కు పాల్పడుతోం దని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్లో నమోదు చేయడాన్ని నిరసిస్తూ మోదీకి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు.బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదని, కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారన్నారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని చెప్పారు.ఈ కార్యక్రమములో బాసాని చంద్ర ప్రకాష్, చల్లా చక్రపాణి, మారపల్లి రవీందర్, చిందం. రవి, డిటి రెడ్డి లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు నష్ట శాతాన్ని అంచనా వేయాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

అక్షర దర్బార్, పరకాల : అకాల వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంట, అలాగే పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు తడిసిన వరి ధాన్యాన్ని అధికా రులతో కలిసి ఎమ్మె ల్యే పరిశీలించారు. సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటా మని అన్నారు. గ్రామాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. అలాగే నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామంలో ఉడుత లక్ష్మీ రాజయ్య ఇంటి పైకప్పు లేచిపోగా వారిని పరకాల ఎమ్మె ల్యే పరామర్శించారు. ఎమ్మె ల్యే వెంట పరకాల ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## హానికర రసాయనాలతో
# అల్లం, వెల్లుల్లి పేస్ట్

- ఆరెపల్లిలో టాస్క్‌ఫోర్స్ దాడులు
- రూ. 9,160 విలువ గల పేస్ట్ స్వాధీనం



అక్షరదర్బార్, వరంగల్: నిషేధిత, హానికరమైన రసాయనాలను ఉపయోగిస్తున్న అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న షాపుపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేశారు. దాదాపు 9,160 విలువ గల అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి ట్రేడ్ లైసెన్సు తీసుకోకుండా, ప్రజల ప్రాణాలకు హాని కలిగించేలా వ్యవహరిస్తున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సీపీ సన్‌ప్రీత్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ బాబులాల్ తన సిబ్బందితో వరంగల్ ఆరేపల్లిలో దాడులు చేపట్టారు. మొహమ్మద్ సలీం పాషా షాపులో హానికరమైన అల్లం వెల్లుల్లి పేస్టును స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత, ప్రాణాలకు హాని కలిగించే రసాయనాలను ఉపయోగిస్తూ ఎటువంటి ట్రేడ్ లైసెన్సు తీసుకోకుండా అమ్ముతున్ని గుర్తించారు. షాప్ ఓనర్ మొహమ్మద్ సలీం పాషాను అరెస్ట్ చేసి విచారణ నిమిత్తం మున్సిపల్ అధికారులకు అప్పగించారు.

## 22న భూభారతి పై
# అవగాహన సదస్సు




అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతిపై ఈనెల 22న అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వెంకటాపురం మండలం పాత్రపురం గ్రామంలోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు అవగాహన కార్యక్రమం ఉంటుందని, రైతులు హాజరుకావాలని కోరారు.





## రజతోత్సవ సభ
# ఏర్పాట్లు పరిశీలన

- కేసీఆర్ కు స్వాగతం పలుకుతున్న తెలంగాణ ప్రజలు : నాగూర్ల

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ఏప్రిల్ 27న బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభను 169 ఎకరాలలో 10 లక్షల మందితో నిర్వహించబోయే టువంటి సభాస్థలిలో ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టాడని అన్నారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలల కాలంలోనే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ రాకను స్వాగతిస్తున్నారని, కెసిఆర్ రావాలి, కేసీఆర్ కావాలి, కెసిఆర్ వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామికంగా, వ్యవసాయ, ఆర్థికంగా, రియల్ ఎస్టేట్ పరంగా అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సభాస్థలిని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ బాబు, అగ్రికల్చర్ మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం, కార్పొరేటర్లు మరుపల్లి రవి, హసన్ పర్తి మండలం అధ్యక్షులు బండి రజినీ కుమార్, జిల్లా నాయకులు జెండా రాజేష్, వివిధ ప్రాంతాల ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

**ఐసీడీఎస్ సూపర్ వైజర్ జయప్రద**

అక్షర దర్బార్ చిట్యాల : తమ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడి సెంటర్లను తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రద కోరారు. పోషణ పక్షంలో భాగంగా గురువారం చిట్యాల మండలంలోని శాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ రజిత ఆధ్వర్యంలో సూపర్వైజర్ జయప్రద అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాలలో మూడు నుండి ఆరేళ్లలోపు పిల్లలకు అందించే సౌకర్యాలపై అవగాహన కల్పించారు. పిల్లలను ప్రైవేట్ స్కూల్ కి పంపకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో టీచర్ రజిత, ఆయా కోమల పాల్గొన్నారు.



## బాధితురాలికి ఎమ్మెల్యే పరామర్శ..

అక్షర దర్బార్,తొర్రూరు : పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో పసికందు మృతిపై పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆరా తీశారు. బాధితురాలు పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన యాట అర్చనకు ఫోన్ చేసి పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం లోపమా... నిర్లక్ష్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఒక తల్లి తన మొదటి బిడ్డ పుట్టిన ఆనందాన్ని అనుభవించే సమయంలో విషాదం చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



## అంగన్వాడీ సెంటర్లలో
# పోషణ పక్షం..

అక్షర దర్బార్, పరకాల : పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం ఐసీడీఎస్ పరకాల మండలం నాగారం సెక్టార్ సూపర్వైజర్ జె. రాణి ఆధ్వర్యంలో వెంకటాపూర్, హైపోత్ పల్లి అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా పోషణ ప్రతిజ్ఞ , పోషకాహార అవగాహన ర్యాలీ, పోషణ లోపం ఉన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న పర్యవేక్షణతో కూడిన అనుబంధ కార్యక్రమంపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రజిత, లక్ష్మి కవిత, సవిత, అన్నపూర్ణ, స్పందన, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పాత ఇస్సిపేటలో
# పోషణ పక్వాడ

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: గర్భిణీలకు చిరుధాన్యాలు ఆకుకూరలపై అవగాహన ఎంతైనా అవసరమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత తెలిపారు. గురువారం మొగుళ్ళపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొట్లపల్లి సూపర్ వైజర్ మాధవి, హెల్త్ సూపర్ వైజర్ సునీత తదితరులు పాల్గొన్నారు.






## అక్రమ నిర్మాణాలపై
# అలసత్వం వీడాలి

**- ఏఎస్పీ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు**

అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: షెడ్యూల్ ఏరియాలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై పంచాయతీ రెవిన్యూ శాఖ అధికారులు అలసత్వాన్ని వీడాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తాటి నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో శ్యామల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఐదో షెడ్యూల్ భూభాగంలో ఆదివాసులకు భారత రాజ్యాంగంలో ప్రత్యేకంగా మినీ రాజ్యాంగం 342 ఆర్టికల్ ప్రకారం ప్రత్యేక అధికారాలు,హక్కులు,ప్రత్యేక చట్టాలు కల్పించినప్పటికీ అధికారుల అలసత్వం వల్ల అమలుకు నోచుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైదాన ప్రాంతం నుంచి వలస గిరిజనేతరులు ఏజెన్సీలోకి వలసలు వచ్చి అమాయక ఆదివాసుల భూములను ఆక్రమిస్తూ యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎల్టిఆర్ కేసు కోర్టులో ఉండగా మండల కేంద్రంలో బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే పంచాయతీ అధికారులు నిద్రపోతున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈనెల 20వ తేదీన మండల కేంద్రంలోని కాపెడు స్కూల్ గ్రౌండ్లో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ, రాష్ట్ర,జిల్లా ముఖ్య నాయకులు పాల్గొనే భవిష్యత్ నూతన కమిటీ సమావేశానికి ఏఎస్పి నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇర్పా రాజు, ఉయిక గోపి, శ్యామల కృష్ణ, కురసం సతీష్,శ్యామల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వృద్ధురాలు మృతి

అక్షర దర్బార్,మరిపెడ : మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన రాయల సక్కుబాయి(60) గురువారము వడదెబ్బ కు గురై మృతి చెందారు. స్థానిక బీ జే పీ నాయకుడు బొమ్మ ణపల్లి నాగరాజు మృతురాలి కుటుంబానికి పరామర్శ చేసి సంతాపం తెలిపారు.



# ‘ఉపాధి’లో సౌకర్యాలలేమి?

- ఎండవేడికి ఇబ్బందులు పడుతున్న ఉపాధి కూలీలు
- గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్న పనులు
- కనిపించని మౌలిక వసతులు

అక్షర దర్బార్, కేసముద్రం : ఉపాధి హామీ పనుల వద్ద మౌలిక వసతులు లేకపోవడంతో కూలీలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు.పనులు జరిగే వద్ద టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో చెట్ల కింద కూలీలు కొంతసేపు తలదాచుకుని సేద తీర్చుకుంటున్నారు.ఇండ్లలో తమ పనులు పూర్తిచేసుకుని ఉదయం 8 గంటలకు ఉపాధి పనులకు వెళ్తున్నారు.పని ప్రదేశంలో టెంట్లు లేకపోవడం,మెడికల్ కిట్లు ఇవ్వకపోవడం,మంచినీటి సౌకర్యం కల్పించకపోవడంతో కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణాతీతం.ఎండ వేడిమిని తట్టుకోలేక కూలీలు సమీపంలోని చెట్లను ఆశ్రయిస్తున్నారు.గ్రామాల్లో కూలీల వలసలు నివారణకు గాను 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూలీలకు ఉపాధి కల్పించేందుకు అప్పటి సర్కారు సంవత్సరంలో 100 రోజులు పనులు కల్పిస్తున్నారు.కూలీల వేతనాలు కూడా పెంచారు.కానీ పనుల వద్ద మాత్రం సౌకర్యాలు కల్పించకపోవడంతో ఉపాధి కూలీలు పడుతున్న ఇబ్బందులు అంతాఇంతా కాదు.పనుల వద్ద తగిన సౌకర్యాలు కల్పించకపోవడంతో అధికారులు విమర్శల పాలవుతున్నారు.మౌలిక వసతులు లేక ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. కనీసం పనుల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం లేదు మెడికల్ కిట్లు సైతం అందజేయడం లేదని కూలీలు అంటున్నారు. ఎండలకు పనిచేస్తున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అధికారులు అందుబాటులో ఉంచాలి. మంచి నీళ్లు కూడా



కూలీలు ఇంటి వద్ద నుండే బాటిల్స్ తెచ్చుకుని తాగుతున్నారు. ...






## పసికందు కుటుంబ సభ్యులకు ఎర్రబెల్లి పరామర్శ


అక్షర దర్బార్,తొర్రూరు : పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన యాట అర్చన డెలివరీ కోసం పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి రావడంతో వైద్యుల నిర్లక్ష్యం వల్ల పసికందు మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పడికందు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో గంజాయి పట్టివేత



అక్షరదర్బార్, పరకాల: పరకాల పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పరకాల పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. రూ.3,05,900ల విలువ గల 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పరకాల, ఒడిషా, ఉత్తరప్రదేశ్ లకు చెందిన నిందితులు ఒడిషా గంజాయి తక్కువ ధరకు కొని పరకాల పట్టణంలో అధిక ధరకు విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డారని పరకాల ఇన్ స్పెక్టర్ క్రాంతి కుమార్ తెలిపారు.

# ఐదేండ్లుగా లూప్‌లైన్ లోనే..



- లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ అందని ద్రాక్షే!
- రిటర్మెంట్‌కు చేరువలో అనేక మంది ఆఫీసర్లు
- ప్రమోషన్లలో 1995 బ్యాచ్ అధికారులకు తీవ్ర అన్యాయం
- అధికార పార్టీ సిఫారసు లేఖలకే ప్రాధాన్యమంటూ అసంతృప్తి
- త్వరలోనే రాష్ట్రంలో డీఎస్పీల బదిలీలు !
- ఈనెల 25న జీవో రిలీజ్ !
- ఈసారైనా అవకాశం దక్కుతుందన్న ఆశలో పలువురు..

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్ : తెలంగాణలో మరోమారు డీఎస్పీల బదిలీలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. ఈనెల 25న జీవో కూడా రిలీజ్ కానున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ఫిబ్రవరిలో భారీఎత్తున డీఎస్పీలను బదిలీ చేసింది. సీనియార్టీ ప్రకారం కొంతమంది డీఎస్పీలకు అడిషనల్ ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేసింది. అయితే 1995 బ్యాచ్ డీఎస్పీలు కొందరు ప్రమోషన్ పొందినప్పటికీ గత ఐదు సంవత్సరాలుగా లూప్ లైన్‌లోనే మగ్గుతూ అసంతృప్తిగా విధులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం లాగానే, కాంగ్రెస్ సర్కారు సైతం అధికార పార్టీ నేతల లేఖల సిఫారసుకు అధిక ప్రాధాన్యమిస్తోందని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఒకే అధికారికి మూడు లా అండ్ ఆర్డర్ పోస్టులు పొందడం మిగతా అధికారులకు మింగుడు పడటంలేదు. దుడ్డ ఉన్నోడిదే బర్రె అన్న చందంగా.. అధికార పార్టీ బలం ఉన్నవాళ్లకే పోస్టింగ్ అన్నట్లు పరిస్థితి తయారైందనే ఆరోపిస్తున్నారు. రిటై ర్మెంట్‌కు దగ్గరపడుతున్నప్పటికీ ప్రమోషన్ దక్కడంలేదని వాపోతున్నారు. ఈ క్ర మంలో ఈసారి బదిలీల్లోనైనా ఐదేళ్లుగా లూప్ లై న్‌లో డ్యూటీలు చేస్తున్న తమకు లా అండ్ ఆర్డర్ పో స్టింగ్ లభిస్తుందా అన్న ఆశతో డీఎస్పీలు ఎదురుచూస్తున్నారు.

### డీఎస్పీ పోస్టింగ్‌కు రూ. 25 లక్షలు ?

ఎస్సై స్థాయి నుంచి ఏసీపీ అధికారి వరకు అధికార పార్టీ నాయకుల సిఫార్సుతోనే పోస్టింగ్‌లో కొనసాగుతున్నారని, 1995–96 బ్యాచ్‌కు చెందిన డీఎస్పీల్లో 30 శాతం మందికి కూడా లా అండ్ ఆర్డర్ పోస్టులు దక్కలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మిగతా వారంతా సీఐడీ, ఇంటిలిజెన్స్, ఎస్బీ తదితర పోస్టింగ్లలో కాలం వెళ్లదీస్తున్నారని, తమ సర్వీసులో ఒక్కసారైనా లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ చేస్తామన్న నమ్మ కం లేదంటూ నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు మావోయిస్టు నిరోధక కార్కలాపాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు పోస్టింగ్లతో సంతోపరిచి లాండర్ పోస్టింగ్లు ఇచ్చిన సర్కారు ఇప్పుడు నియోజకవర్గంలో సంబంధిత ఎమ్మె ల్యే లేఖలకు ప్రాధాన్యం ఇస్తుండటమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఒక్కో డీఎస్పీ పోస్టింగ్‌కు ఇప్పటికే రూ. 25 లక్షల కమిషన్ డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సీఐకి రూ. 15 లక్షలు, ఎస్ఐకి రూ.10 లక్షలు బేరం పెట్టి అంగట్లో సరుకులా పోస్టింగులు అమ్ము కుంటున్నారని, సిన్సియర్ అధికారులు లక్షలు పోసే స్తోమత లేక గమ్ము న కాలం వెళ్లదీస్తున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఈసారి బదిలీల్లోనైనా గత ఐదు సంవత్సరాల నుండి లూప్ లైన్‌లో డ్యూటీలు చేస్తున్న తమకు లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ లభిస్తాయని ఆశగా ఎదురుచూస్తున్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే..

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### హన్మకొండలో ధర్నా.. మోడీ దిష్టిబొమ్మ దహనం






అక్షరదర్బార్, హన్మకొండ: నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే అని వరంగల్ పశ్చిమ ఎమ్మె ల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పశ్చిమ ఎమ్మె ల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట అశోక జంక్షన్లో మోడీ దిష్టిబొమ్మ ను దహనంచేశారు. ఈసందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే అని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు.